RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్

ప్రజల గొంతుక - నిజం కోసం..

ఆఫ్ ప్రజలు



**ఎమ్మెల్సీ బరిలోకి రామచంద్రరావు!**

గెలిస్తే నాయకత్వానికి బలం.. ఓడితే పదవికే ఎసరు?

బండి సంజయ్ ఠీఎంట్రీపై బీజేపీలో ఆసక్తికర చర్చ

అధ్యక్షుడిగా ఉండి ఎన్నికల బరిలో దిగడం సాహసమా.. రాజకీయ వ్యూహమా?

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | మంగళవారం, నవంబరు 10, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 177 | పేజీలు: 8 | వెల : రూ.1

# 2028 డిసెంబర్ నాటికి కొడంగల్ భూములకు కృష్ణా జలాలు

### పాలమూరు అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం.. తెలంగాణను దేశంలోనే నంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం: సీఎం రేవంత్ రెడ్డి

### రూ.9,053 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

### వచ్చే సంక్రాంతి తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ప్రజాబలం కార్యక్రమం

### రైతన్నతో ఆత్మీయ సభలో ఎల్‌నినోపై సీఎం కీలక వ్యాఖ్యలు




కొడంగల్, వాయిస్ టుడే: గత ప్రభుత్వం చేసిన అప్పులను ఒకవైపు చెల్లిస్తూనే, ప్రజా సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ తెలంగాణను దేశంలోనే నంబర్‌వన్ అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలబెట్టాలనే సంకల్పంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దశాబ్దాలుగా కరువు, వలసలు, వెనుకబాటుతనంతో ఇబ్బందులు ఎదుర్కొన్న పాలమూరు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని లగచర్ల ఇండస్ట్రియల్ పార్కులో నిర్వహించిన రైతన్నతో ఆత్మీయ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఈ సందర్భంగా 2028 డిసెంబర్ నాటికి కృష్ణా నది జలాలతో కొడంగల్ ప్రాంతంలోని భూములను తడిపి పచ్చని పంటలు పండించేలా చేస్తానని, పోలేపల్లి ఎల్లమ్మ తల్లి మీద ప్రమాణం చేసి మాట ఇస్తున్నానని ప్రకటించారు.

#### పాలమూరు అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

గత 70 ఏళ్లుగా పాలమూరు జిల్లా తీవ్ర అన్యాయానికి గురైందని సీఎం పేర్కొన్నారు. ఎంతోమంది నాయకులు అధికారంలోకి వచ్చినప్పటికీ కరువు, వలసలు, సాగునీటి సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదన్నారు. పాలమూరు ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించాల్సిన బాధ్యత తమపై ఉందని తెలిపారు. భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, జూరాల, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులు దశాబ్దాలు గడిచినా ఆశించిన పురోగతి సాధించలేదని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా పరిస్థితుల్లో ఆశించిన మార్పు రాలేదన్నారు. మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని పదేళ్లపాటు పక్కన పెట్టారని ఆరోపించారు.

#### పరిశ్రమలతో యువతకు ఉపాధి

కొడంగల్ ప్రాంతంలో వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. పారిశ్రామిక వాడ అభివృద్ధి ద్వారా వేలాది మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. రాజేంద్రనగర్ నుంచి చేవెళ్ల, షాబాద్, పరిగి, కొడంగల్ ప్రాంతాల వరకు రహదారుల అభివృద్ధితో పాటు పారిశ్రామిక కార్యకలాపాలకు ప్రోత్సాహం కల్పిస్తామని వివరించారు. ప్రాంత అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో తెలంగాణను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.

#### ఎల్‌నినోపై రైతులకు సూచనలు

ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి నీటి ఎద్దడి పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని సీఎం అన్నారు. రైతులు వాతావరణ పరిస్థితులను అర్థం చేసుకుని ఆరుతడి, తక్కువ నీటితో

(మిగతా 2వ పేజీలో)



### ప్రజలకు శిరస్సు వంచి పాదాభివందనం..

# సుపరిపాలనకు దక్కిన గౌరవం: చంద్రబాబు

### స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి అఖండ విజయం

### 2024 ఎన్నికల కంటే ఇప్పుడు ప్రజాదరణ మరింత పెరిగింది

### అనేక జిల్లాల్లో వైసీపీకి ప్రజా మద్దతు కరువైంది

అమరావతి, వాయిస్ టుడే: ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సాధించిన విజయంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం తమ ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనకు, రెండున్నరేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు ఇచ్చిన గౌరవమని పేర్కొన్నారు. చారిత్రక విజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజలకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ఫలితాల అనంతరం మీడియాతో మాట్లాడిన చంద్రబాబు.. 'గుడ్ గవర్నెన్స్ లీడ్స్ టు గుడ్ పాలిటిక్స్' (మంచి పాలన మంచి రాజకీయాలకు దారితీస్తుంది) అనే నమ్మకాన్ని ప్రజలు మరోసారి నిజం చేశారని అన్నారు. 2024 సాధారణ ఎన్నికలతో పోలిస్తే ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి ప్రజల ఆదరణ

(మిగతా 2వ పేజీలో)



వాయిస్ ఆఫ్ ప్రజలు

మంగళవారం, నవంబరు 10, 2026

# ఖైరతాబాద్‌లో ఘనంగా సదర్ సంబరాలు

## యాదవ సోదరులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న జనసేన పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గడల శ్రీనివాస్ రావు

## ప్రకృతి, పశుసంపద పరిరక్షణకు సదర్ పండుగ ప్రతీక



హైదరాబాద్, నవంబర్ 10 (వాయిస్ టుడే): ప్రకృతిని ప్రేమించడం, పశువులను గౌరవించడం భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో అంతర్భాగమని జనసేన పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గడల శ్రీనివాస్ రావు అన్నారు. శ్రీకృష్ణుడు గోవర్ధనగిరి పూజ ద్వారా ప్రకృతి పరిరక్షణ, పశుసంపద ప్రాముఖ్యతను సమాజానికి చాటిచెప్పారని గుర్తుచేశారు. ఖైరతాబాద్‌లో నిర్వహించిన సదర్ సంబరాల్లో ఆయన పాల్గొని యాదవ సోదరులతో కలిసి వేడుకల్లో సందడి చేశారు. పశువులను కుటుంబ సభ్యుల్లా భావించి, అందంగా అలంకరించి ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే సదర్ పండుగ యాదవుల సంస్కృతి, సంప్రదాయాలు, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. చెట్లు, నదులు, కొండలతో పాటు పశువులను కూడా గౌరవించే గొప్ప సంప్రదాయం భారతీయ సంస్కృతిలో ఉందని తెలిపారు. సదర్ వంటి పండుగలు ప్రకృతిపై ప్రేమను, పశుసంపద పట్ల బాధ్యతను గుర్తుచేస్తాయని అన్నారు. తరతరాలుగా సదర్ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ సంస్కృతి పరిరక్షణకు కృషి చేస్తున్న యాదవ సోదరులందరికీ గడల శ్రీనివాస్ రావు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా కేంద్రాల్లోనే అన్ని రకాల వైద్య సేవలు అందించడమే లక్ష్యం

## సెకండరీ హెల్త్ కేర్ వ్యవస్థ బలోపేతానికి చర్యలు

## టీవీవీపీ ఆసుపత్రుల పునర్వ్యవస్థీకరణపై మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష

## 1,616 మంది స్పెషలిస్ట్ వైద్యుల నియామకం.. ఆసుపత్రుల వారీగా సిబ్బంది, సదుపాయాల పరిశీలన



హైదరాబాద్, వాయిస్ టుడే: రాష్ట్ర ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలను వారి జిల్లాల్లోనే అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధనలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు, స్పెషలిస్ట్ వైద్య సేవలు, అవసరమైన వైద్య సిబ్బంది, ఆధునిక డయాగ్నస్టిక్ సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. సెకండరీ హెల్త్ కేర్ వ్యవస్థను బలోపేతం చేస్తే చిన్నచిన్న ఆరోగ్య సమస్యలకు సైతం హైదరాబాద్‌కు, మెడికల్ కాలేజీ ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు.

### టీవీవీపీ పునర్వ్యవస్థీకరణపై సమీక్ష

సచివాలయంలో డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేర్ పరిధిలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) ఆసుపత్రుల పునర్వ్యవస్థీకరణపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ASCI) రూపొందించిన అధ్యయన నివేదికలోని ప్రతిపాదనలను పరిశీలించారు. ప్రతి ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సేవలు, స్పెషలిస్ట్ వైద్యుల సంఖ్య, నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది అవసరాలు, వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ సదుపాయాలపై ఆసుపత్రుల వారీగా సమగ్ర సమీక్ష చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

### 1,616 మంది స్పెషలిస్ట్ వైద్యుల నియామకం

డీఎస్‌హెచ్ పరిధిలోని ఆసుపత్రుల్లో ఇటీవల 1,616 మంది స్పెషలిస్ట్ వైద్యులను నియమించినట్లు మంత్రి గుర్తుచేశారు. అవసరమైన మేరకు నర్సులు, టెక్నీషియన్ల నియామకాలు కూడా చేపట్టామని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన నియామకాల ప్రయోజనాలు ప్రజలకు అందాలంటే ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న సిబ్బందిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఏ ఆసుపత్రిలో ఏ స్పెషలిస్ట్ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి? ఇంకా ఏ విభాగాల్లో వైద్యులు, నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది అవసరం ఉంది? ఎలాంటి వైద్య పరికరాలు, పరీక్షా సదుపాయాలు కల్పించాలి? అనే అంశాలను గుర్తించాలని ఆదేశించారు.

### వైద్యులు ఉన్నా పరికరాల కొరత ఉండకూడదు

స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులో ఉన్నప్పటికీ అవసరమైన వైద్య పరికరాలు, సహాయక సిబ్బంది లేక సేవలు అందించలేని పరిస్థితి ఉండకూడదని మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. ప్రతి ఆసుపత్రిలో వైద్య సేవల సామర్థ్యాన్ని పెంచి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ప్రముఖ ఆంకాలజిస్ట్, ప్రభుత్వ సలహాదారు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు, పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి, జీవీడీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మహేశ్ దత్ ఎక్కా, ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్. చొంగ్తు, ఆర్థికశాఖ స్పెషల్ సెక్రటరీ సిక్తా పట్నాయక్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ ముషారఫ్ అలీ, ఆస్కి డైరెక్టర్ డాక్టర్ సుబోధ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో జనగణన-2027కు

# తేదీలు ఖరారు

## జనవరి 25 నుంచి ఫిబ్రవరి 28 వరకు ఇంటింటి సర్వే

## జనవరి 10 నుంచి 24 వరకు స్వీయ జనగణనకు అవకాశం

## మార్చి 1 నుంచి 5 వరకు రివిజనల్ రౌండ్

హైదరాబాద్, వాయిస్ టుడే: తెలంగాణలో జనగణన-2027 నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం తేదీలను ఖరారు చేసింది. ఈ మేరకు జనగణన కార్యక్రమానికి సంబంధించిన షెడ్యూల్‌ను ప్రకటిస్తూ ప్రభుత్వం జీవో ఎంఎస్ నెం.155 జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌కు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉత్తర్వులు వెలువరించింది. ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. 2027 జనవరి 25 నుంచి ఫిబ్రవరి 28 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటి జనాభా లెక్కల సేకరణ చేపట్టనున్నారు. అంతకుముందు జనవరి 10 నుంచి 24 వరకు ప్రజలకు స్వీయ జనగణన (రావశ్రీట జుఅబఎవతీఖ్‌అశీఅ) చేసుకునే అవకాశం కల్పించారు. ఈ విధానంలో ప్రజలు నిర్దేశిత ఆన్‌లైన్ విధానం ద్వారా తమ కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవచ్చు. అనంతరం మార్చి 1 నుంచి 5 వరకు రివిజనల్ రౌండ్ నిర్వహించనున్నారు. జనగణన-2027కు సంబంధించి 2027 మార్చి 1వ తేదీ అర్ధరాత్రి 12 గంటలను ప్రామాణిక తేదీగా (=వటవతీవఅఎవ ఱఖ్‌వ) నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్రంలో జనగణన ప్రక్రియను నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేపట్టనుంది. జనాభా వివరాల సేకరణలో ప్రజలందరూ భాగస్వాములై, అధికారులకు సరైన సమాచారం అందించాలని అధికారులు సూచిస్తున్నారు.



# కుటుంబ సభ్యుల మధ్య సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

కొడంగల్: ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తన జన్మదిన వేడుకలను కొడంగల్‌లోని తన నివాసంలో కుటుంబ సభ్యుల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి పుట్టినరోజు సంబరాల్లో పాల్గొన్నారు.



# ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు పంటల మార్పిడిపై రైతులు దృష్టి పెట్టాలి

## నీటి లభ్యతను బట్టి పంటల సాగు.. వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు

## వ్యవసాయంతో పాటు పశుపోషణ ద్వారా అదనపు ఆదాయం పొందాలి: మంత్రి వివేక్

## ప్రాణహిత ప్రాజెక్టు కోసం మహారాష్ట్రతో చర్చలు జరపాలి

మెదక్, వాయిస్ టుడే: ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి భూగర్భ జలమట్టాలు పడిపోయే పరిస్థితులు ఎదురయ్యే నేపథ్యంలో రైతులు పంటల మార్పిడిపై దృష్టి సారించాలని మంత్రి వివేక్ సూచించారు. నీటి లభ్యతను బట్టి పంటలు సాగు చేయాలని, వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. నర్సాపూర్ మండలం రాంచంద్రాపురం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమగ్ర పశుసంవర్ధక శిబిరంలో మంత్రి వివేక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పశువులు, గొర్రెలకు వ్యాధి నివారణ మందులను పంపిణీ చేసిన మంత్రి.. పశువైద్య సేవలు, పశుపోషకులకు అందుతున్న సహాయంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయంతో పాటు పశుపోషణను కూడా అభివృద్ధి చేసుకుంటే రైతులకు ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు.

### రైతుల సమస్యలపై కేంద్రంతో పోరాటం

రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి కోరారు. అన్ని రాజకీయ పార్టీలతో కలిసి అఖిలపక్ష బృందంగా ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి రాష్ట్ర రైతులకు అవసరమైన సహాయం కోరుతామని తెలిపారు.

### ప్రాణహిత ప్రాజెక్టుపై మహారాష్ట్రతో చర్చలు

తన తండ్రి కాకా వెంకటస్వామి కలలుగన్న ప్రాణహిత ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరపాల్సిన అవసరం ఉందని మంత్రి వివేక్ పేర్కొన్నారు. సాగునీటి సమస్యల పరిష్కారానికి రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో సాంకేతిక పరీక్షలు, నీటి నిల్వ సామర్థ్యం, విద్యుత్ అవసరాలను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే నిర్ణయాలు తీసుకోవాలని మంత్రి అభిప్రాయపడ్డారు. మెదక్ జిల్లా తాగునీటి అవసరాలకు సింగూరు జలాలను వినియోగించే అంశంపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో చర్చించి ప్రాధాన్యత కల్పించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రైతులు, పశుపోషకులు పాల్గొన్నారు.

# 2028 డిసెంబర్ నాటికి కొడంగల్ భూములకు కృష్ణా జలాలు

సాగు చేసే పంటలపై దృష్టి పెట్టాలని సూచించారు. అందరూ కలిసికట్టుగా ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో సన్నబియ్యం సరఫరాపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఒక సీజన్‌లో వరి పంట సాగు చేయకపోయినా ప్రభుత్వం వద్ద తగినన్ని బియ్యం నిల్వలు ఉన్నాయని భరోసా ఇచ్చారు.

### సంక్రాంతి తర్వాత ప్రజాబలం యాత్ర

వచ్చే సంక్రాంతి పండుగ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 'ప్రజాబలం' కార్యక్రమం చేపట్టి అన్ని ప్రాంతాల్లో పర్యటిస్తానని రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### రూ.9,053 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

సభకు ముందు ముఖ్యమంత్రి కొడంగల్ నియోజకవర్గ పరిధిలో రూ.9,053 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. పోలేపల్లి ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం రైతులతో కలిసి పాదయాత్రగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహా, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, మహమ్మద్ అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీలు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాలమూరు అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, పారిశ్రామిక పెట్టుబడులు, యువతకు ఉపాధి కల్పన తమ ప్రభుత్వ ప్రాధాన్యతలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

# ప్రజలకు శిరస్సు వంచి పాదాభివందనం.. సుపరిపాలనకు దక్కిన గౌరవం: చంద్రబాబు

మరింత పెరిగిందని చంద్రబాబు విశ్లేషించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు కూటమికి మద్దతుగా నిలిచారని పేర్కొన్నారు. అదే సమయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజాదరణ తగ్గిందని వ్యాఖ్యానించారు.

### అనేక జిల్లాల్లో వైసీపీకి ఎదురుదెబ్బ

అనకాపల్లి, కోనసీమ, కాకినాడ, పల్నాడు, పశ్చిమగోదావరి, విశాఖ జిల్లాల్లో వైసీపీకి ప్రజా మద్దతు పూర్తిగా కరువైందని చంద్రబాబు అన్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ పేపర్లు, పోస్టల్ బ్యాలెట్లు.. ఏ విధానంలో ఎన్నికలు జరిగినా ప్రజలు కూటమికే మద్దతు పలికారని పేర్కొన్నారు.

### ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత

తుపాన్లు వంటి విపత్కర పరిస్థితుల్లోనూ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిందని చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వం పడిన కష్టాన్ని, చేపట్టిన కార్యక్రమాలను ప్రజలు గుర్తించి స్వచ్ఛందంగా ఓట్లు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించారని అన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని పేర్కొన్నారు.

### మరింత బాధ్యతతో పనిచేస్తాం

ఈ విజయం తమపై మరింత బాధ్యతను పెంచిందని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం మరింత అంకితభావంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తామని తెలిపారు.

# ఎమ్మెల్సీ బరిలోకి రామచంద్రరావు!

## గెలిస్తే నాయకత్వానికి బలం.. ఓడితే పదవికే ఎసరు?

### బండి సంజయ్ రీఎంట్రీపై బీజేపీలో ఆసక్తికర చర్చ

### అధ్యక్షుడిగా ఉండి ఎన్నికల బరిలో దిగడం సాహసమా.. రాజకీయ వ్యూహమా?



హైదరాబాద్, నవంబర్ 7:ఐ తెలంగాణ బీజేపీలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల రాజకీయాలు ఆసక్తికర మలుపు తిరుగుతున్నాయి. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు పోటీ చేసే అవకాశాలపై చర్చ జోరందుకుంది. ఈ ప్రతిపాదనకు పార్టీ అధిష్ఠానం సానుకూలంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతుండటంతో త్వరలో అధికారిక ప్రకటన వెలువడవచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. గతంలో ఇదే నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా గెలిచిన అనుభవం రామచంద్రరావుకు ఉంది. అయితే రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో ఉండి మరోసారి ఎన్నికల బరిలో దిగడం రాజకీయంగా సవాలుతో కూడుకున్న వ్యవహారంగా మారనుంది. రాష్ట్రవ్యాప్తంగా పార్టీని నడిపించాల్సిన అధ్యక్షుడు ఒకే నియోజకవర్గంపై ఎక్కువ సమయం కేటాయించాల్సి రావడం పార్టీ ప్రచార వ్యూహంపై ప్రభావం చూపవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఈ ఎన్నికలను రామచంద్రరావు తన నాయకత్వాన్ని నిరూపించుకునే అవకాశంగా భావిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. పట్టభద్రుల్లో పార్టీకి ఉన్న మద్దతు, సీనియర్ న్యాయవాదిగా తనకున్న గుర్తింపు తనకు కలిసివస్తాయని ఆయన వర్గం ఆశాభావంతో ఉన్నట్లు తెలుస్తోంది. విజయం సాధిస్తే రాష్ట్ర అధ్యక్షుడిగా ఆయన నాయకత్వానికి మరింత బలం చేకూరే అవకాశం ఉంది. ప్రతికూల ఫలితం వస్తే మాత్రం నాయకత్వంపై రాజకీయంగా ప్రశ్నలు తలెత్తే పరిస్థితి ఉంటుంది. ఇదిలా ఉండగా తెలంగాణ బీజేపీలో నాయకత్వ మార్పుపై కూడా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. రామచంద్రరావుకు ప్రతికూల ఫలితం ఎదురైతే కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు మరోసారి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నాయనే ప్రచారం పార్టీ వర్గాల్లో సాగుతోంది. అయితే దీనిపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. బండి సంజయ్ గతంలో రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో పార్టీ శ్రేణుల్లో కనిపించిన దూకుడు, క్షేత్రస్థాయి పోరాట స్ఫూర్తి మళ్లీ తీసుకురావాల్సిన అవసరం ఉందని కొందరు నాయకులు అభిప్రాయపడుతున్నట్లు సమాచారం. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు దీటుగా రాజకీయ పోరాటం సాగించేందుకు దూకుడైన నాయకత్వం అవసరమనే వాదన కూడా వినిపిస్తోంది. మొత్తంగా రామచంద్రరావు ఎమ్మెల్సీ పోటీపై తీసుకునే నిర్ణయం వ్యక్తిగత రాజకీయ భవిష్యత్తుతో పాటు తెలంగాణ బీజేపీ నాయకత్వ రాజకీయాలపైనా ప్రభావం చూపే అవకాశముంది. ఆయన పోటీ ఖరారవుతుందా? ఎన్నికల్లో ఎలాంటి ఫలితం వస్తుంది? బండి సంజయ్ తిరిగి రాష్ట్ర పార్టీ పగ్గాలు చేపడతారా? అన్న ప్రశ్నలకు రానున్న రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# దర్శకుడు శ్రీకాంత్ ఓదెలకు మున్నూరు కాపు సంఘం నేతల అభినందనలు

## 'ది ప్యారడైజ్' సినిమాలో పటేల్ పాటల చిత్రీకరణపై ప్రశంసలు

## శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రతిమ అందజేత.. తండ్రి ఓదెల చంద్రయ్య పటేల్‌కు ఘన సన్మానం



హైదరాబాద్: ప్రముఖ సినీ దర్శకుడు శ్రీకాంత్ ఓదెలను సోమవారం ఉదయం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో తెలంగాణ మున్నూరు కాపు సంఘం (పటేల్స్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ మరియు మున్నూరు కాపు ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ది ప్యారడైజ్' సినిమాలో పటేల్ పాటలను అద్భుతంగా చిత్రీకరించడంతో పాటు, మున్నూరు కాపుల సామాజిక గుర్తింపును ప్రతిబింబించే 'పటేల్' పదానికి ప్రాధాన్యతనిస్తూ చూపించినందుకు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. సినిమా వంటి శక్తివంతమైన మాధ్యమం ద్వారా ఒక సామాజిక వర్గం సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవం ప్రజల్లోకి వెళ్లడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ ఓదెలకు శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ప్రతిమను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆయన తండ్రి ఓదెల చంద్రయ్య పటేల్‌ను కూడా ఆత్మీయంగా అభినందించి, స్వామివారి కండువా, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా డాక్టర్ కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ.. సినిమా రంగంలో తనదైన ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటున్న శ్రీకాంత్ ఓదెల తన చిత్రంలో పటేల్ గుర్తింపునకు స్థానం కల్పించడం సంతోషకరమన్నారు. యువత తమ మూలాలను, సంస్కృతిని గౌరవిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. శ్రీకాంత్ ఓదెల భవిష్యత్తులో మరిన్ని విజయవంతమైన చిత్రాలను రూపొందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.

జీఎంఏ కన్వీనర్ సంఘాని రజనీకాంత్ పటేల్ మాట్లాడుతూ.. సినీ రంగంలో శ్రీకాంత్ ఓదెల సాధిస్తున్న విజయాలు అభినందనీయమని, తన సినిమా ద్వారా పటేల్ గుర్తింపుకు ప్రాధాన్యత ఇవ్వడం మున్నూరు కాపు సమాజానికి ఆనందకరమైన విషయమని అన్నారు. కళలు, సినిమా వంటి మాధ్యమాలు సమాజంలోని వివిధ వర్గాల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. యువ దర్శకులు తమ ప్రతిభతో పాటు సామాజిక బాధ్యతను కూడా గుర్తుంచుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో వాయిస్ టుడే న్యూస్ నెట్‌వర్క్ మేనేజింగ్ డైరెక్టర్, జర్నలిస్టు ఫోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్, గ్రేటర్ హైదరాబాద్ పటేల్ సంఘం జనరల్ సెక్రటరీ పెరిక రమేష్ పటేల్, ఆకుల వివేక్ పటేల్, యువ నాయకుడు సాదుల వర్షిత్ పటేల్, అమెరికా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జీఎంఏ కన్వీనర్ సంఘాని రజనీకాంత్ పటేల్‌ను దర్శకుడు శ్రీకాంత్ ఓదెల శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ ఆత్మీయ కలయికలో మున్నూరు కాపు సమాజ ఐక్యత, పరస్పర గౌరవం, పటేల్‌ల సంస్కృతి పట్ల అభిమానభావం ప్రతిబింబించాయి.









## మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కొలన్ హన్మంత్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి

కుత్బుల్లాపూర్ నవంబర్ 9(వాయిస్ టుడే ): దీపావళి పండుగ సందర్భంగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు నిజాంపేట్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



## పీజేఆర్ స్టేడియం యోగా ప్రాంగణంలో సౌకర్యాలు కల్పించాలి

### ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, జోనల్ కమిషనర్‌కు యోగాభ్యాసకుల వినతి

శేరిలింగంపల్లి, నవంబర్ 9(వాయిస్ టుడే): శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పీజేఆర్ స్టేడియంలోని యోగా ప్రాంగణంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ్‌కు యోగాభ్యాసకులు సోమవారం వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు పుట్ట వినయ్ కుమార్ గౌడ్, జగన్నాథం మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా పీజేఆర్ స్టేడియంలో పతంజలి యోగా ప్రోటోకాల్ ప్రకారం ప్రతిరోజూ ఉచిత యోగా తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. అభ్యాసకులు ప్రతి నెలా జీహెచ్ఎంసీ/సీఎంసీకి అద్దె చెల్లిస్తున్నప్పటికీ తగిన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. యోగా ప్రాంగణానికి పైకప్పు నిర్మించాలని, పాముల బెడద నివారించేందుకు మూడు అడుగుల ఎత్తులో ప్రహరీ ఏర్పాటు చేయాలని కోరారు. యోగా మ్యాట్లు, సౌండ్ సిస్టం, ఇతర పరికరాల భద్రత కోసం రెండు గదులు నిర్మించాలని, గాలి, వెలుతురు ప్రసరించేలా షెడ్డు చుట్టూ మెష్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వర్షాకాలం, చలికాలంలో ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని స్టేడియంలో జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటే యోగా ప్రాంగణంలోనూ సౌకర్యాలు కల్పించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఈ నెల 11వ తేదీన జోనల్ కమిషనర్, సంబంధిత అధికారులతో కలిసి పీజేఆర్ స్టేడియాన్ని సందర్శించి యోగాభ్యాసకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యోగాభ్యాసకులు ఎమ్మెల్యేను, జోనల్ కమిషనర్‌ను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి, యోగాభ్యాసకులు అప్పలనాయుడు, శ్రీనివాసరావు, మహిపాల్ రెడ్డి, పద్మ, సింహాచలం, సురేష్, శంకర్ పటేల్, వెంకటేశ్వరరావు, జ్ఞానేశ్వర్, బాల నాగరాజు, వెంకట్, మంజుల, రేవతి, రమ్య, లీలావతి, చైత్ర పాల్గొన్నారు.





## దీపావళి పర్వదిన వేళ బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు, అభిమానులు, ప్రజలు

కుత్బుల్లాపూర్ నవంబర్ 9(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు, బిఆర్ఎస్ ఎల్పీ విప్ కేపీ.వివేకానంద్ పలువురు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ ....దీపావళి పండుగ వెలుగులు కాంతులను విరజిమ్మడమే కాదు...ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు నింపాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, వెలుగులు నిండాలని ఆకాంక్షించారు.



## నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం కృషి

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ నవంబర్ 9(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తానని తెలియజేశారు... దీపావళి పండుగ పర్వదిన సందర్భంగా పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు అదే విధంగా పలు శుభ కార్యక్రమాల్లో, అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమాలల్లో పాల్గొనాలని పలువు ఆహ్వానించారు..



## రామంతాపూర్‌లో నిర్వహించిన అవులగడ్డ సదర్ సమ్మేళనంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- హైదరాబాద్‌లోని రామంతాపూర్ గాంధీనగర్, 2వ వీధిలో అవులగడ్డ నరేందర్ యాదవ్ నివాసంలో ఆదివారం (నవంబర్ 8) నిర్వహించిన 2026 సదర్ సమ్మేళనం కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సదర్ ఉత్సవాల్లో భాగంగా యాదవ సోదరులు నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. యాదవుల సంస్కృతి, సంప్రదాయాలు, ఐక్యతకు సదర్ సమ్మేళనం ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. యాదవుల ఆత్మగౌరవం, ఐక్యత, సంప్రదాయాల పరిరక్షణకు ఇలాంటి వేడుకలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన అవులగడ్డ నరేందర్ యాదవ్‌కు అభినందనలు తెలియజేశారు.



## వాటర్ వర్క్స్ జీఎం సంతోష్ తో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమీక్ష సమావేశం

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని వాటర్ వర్క్స్ సమస్యలపై జీఎం సంతోష్ తో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామకంఠం పరిధిలో ఉన్న పాత గ్రామాలైన కుషాయిగూడ, చెర్లపల్లి, నాచారం, మల్లాపూర్ ప్రాంతాల ప్రజలకు ఇతర ప్రాంతాలతో పోలిస్తే అధిక మొత్తంలో నీటి బిల్లులు వస్తున్నాయని ఎమ్మెల్యే జీఎం దృష్టికి తీసుకెళ్లారు.ఏళ్ల తరబడి నివసిస్తున్న పాత గ్రామాల ప్రజలపై అధిక నీటి బిల్లుల భారం పడకుండా చూడాలని, బిల్లుల విధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ వినియోగానికి అనుగుణంగా బిల్లులు జారీ చేయాలని కోరారు. ప్రజలపై అనవసరమైన ఆర్థిక భారం పడకుండా సమస్యను వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధికారులకు సూచించారు.

VOICE OF PRAJALU
వాయిస్
ప్రజల గొంతుక - నిజం కోసం.. ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
మంగళవారం 10 నవంబరు 2026



ఉప్పల్ బాగాయత్ లో గల కాల భైరవ స్వామి దేవాలయం లో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బందారి లక్ష్మారెడ్డి లు ఉన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బందారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆ కాల భైరవ స్వామి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

– ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

## కిషన్ రెడ్డికి దీపావళి శుభాకాంక్షలు

### మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి దంపతుల మర్యాదపూర్వక భేటీ



నాచారం (వాయిస్ టుడే): కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డిని మాజీ మేయర్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తీక చంద్రారెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయనకు మిఠాయిలు అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ ప్రజలందరి జీవితాల్లో దీపావళి పండుగ మరిన్ని వెలుగులు నింపాలని ఈ సందర్భంగా కార్తీక చంద్రారెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బంగారు శృతి, నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసిన ముదిరాజ్ సంఘం

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో..వాయిస్ టుడే ప్రతినిధి) :-భువనగిరి పట్టణంలోని హుస్నాబాద్ కు చెందిన కొలుపాక మల్లయ్య ఇటీవల మృతి చెందగా ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు ఎనబోయిన జహంగీర్, ప్రధాన కార్యదర్శి నీల శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లయ్య కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పెంట నరసింహ, కుక్కదువు సోమయ్య, సాదు విజయకుమార్, బోయిన బాలయ్య, పిట్టల రాములు, చాగంటి నరసింహ, వల్దాసు ఆంజనేయులు ముదిరాజ్, రాజు, అశోక్, ధనుంజయ ముదిరాజ్, పాల్గొన్నారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ నాయకులకు బండి రమేష్ పరామర్శ

కూకట్‌పల్లి: నవంబర్ 9(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం లోని అనారోగ్యానికి గురై చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొడుగు అప్పారావు, సాయిబాబా చౌదరిలను టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ సోమవారం వారి స్వగృహాలకు వెళ్లి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటుందని తెలిపారు. ఇరువురు నాయకులు త్వరగా కోలుకుని తిరిగి పార్టీ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, కొప్పిశెట్టి దినేష్, అరవింద్ రెడ్డి, శ్రీనివాస్ బాబు, నాగార్జున, రాజేష్ శంకర్ గౌడ్, చావా శ్రీనివాస్, ప్రవీణ్, శివ చౌదరి, రామారావు, సురేష్, రవి, బచ్చు మల్లి, బాబ్జీ, మణిగౌడ్, నవాజ్, సంధ్య, రజిని తదితరులు పాల్గొన్నారు.



# అమెరికాలో ఘనంగా జీఎంఏ అలై బలై--2026 వేడుకలు

### కాలిఫోర్నియాలో ఒక్కటైన మున్నూరు కాపు కుటుంబాలు.. సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మీయతకు పెద్దపీట

### కుటుంబాల మధ్య ఐక్యతకు వేదికగా వేడుకలు.. ఆర్థిక అవగాహన, వృత్తిపరమైన నెట్‌వర్కింగ్‌పై ప్రత్యేక కార్యక్రమాలు

డుబ్లిన్ (కాలిఫోర్నియా), నవంబర్ 7: అమెరికాలోని మున్నూరు కాపు కుటుంబాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, వారిమధ్య ఐక్యత, ఆత్మీయత, పరస్పర సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో గ్లోబల్ మున్నూరు అసోసియేషన్ (+హీూ) ఆధ్వర్యంలో నిర్వహించిన అలై బలై--2026 వేడుకలు ఘనంగా జరిగాయి. కాలిఫోర్నియాలోని డుబ్లిన్‌లో ఉదయం 11.30 గంటల నుంచి రాత్రి 9.30 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమానికి జీఎంఏ సభ్యులు, వారి కుటుంబాలు, సంఘ నాయకులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, కుటుంబ విలువలను అమెరికాలోని భావితరాలకు పరిచయం చేయడంతోపాటు, వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న మున్నూరు కాపు కుటుంబాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడమే ఈ వేడుకల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

### సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టిన వేడుకలు

అలై బలై వేడుకల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ ఆటపాటలు, కుటుంబ సభ్యులకు వినోద కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు, యువత, మహిళలు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. రోజంతా సాగిన ఈ వేడుకలు కుటుంబాల మధ్య పరిచయాలను పెంచడంతోపాటు కొత్త స్నేహబంధాలకు వేదికగా నిలిచాయి.

అమెరికాలో పుట్టి పెరుగుతున్న రెండో తరం పిల్లలకు తమ మూలాలు, తెలుగు భాష, తెలంగాణ సంస్కృతి, సామాజిక సంప్రదాయాలపై అవగాహన కల్పించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

### ఆర్థిక అవగాహన, నెట్‌వర్కింగ్‌కు ప్రాధాన్యత

కేవలం సాంస్కృతిక వేడుకలకే పరిమితం కాకుండా సభ్యుల వ్యక్తిగత, వృత్తిపరమైన అభివృద్ధికి ఉపయోగపడే అంశాలకూ జీఎంఏ ప్రాధాన్యతనిచ్చింది. ఆర్థిక విద్య, పెట్టుబడులపై అవగాహన, వృత్తిపరమైన పరిచయాలు, కుటుంబాల మధ్య పరస్పర సహకారం వంటి అంశాలకు వేదిక కల్పించింది.

అమెరికాలో వివిధ రంగాల్లో స్థిరపడిన మున్నూరు కాపు కుటుంబాలు ఒకరినొకరు పరిచయం చేసుకోవడం, తమ అనుభవాలను పంచుకోవడం, యువతకు అవకాశాలు కల్పించడంలో ఇలాంటి సమావేశాలు దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

### ప్రముఖుల హాజరు.. నాయకుల భాగస్వామ్యం

ఈ కార్యక్రమానికి జీఎంఏ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సభ్యుడు రవి నేతి, జాతీయ జాయింట్ సెక్రటరీ సురేందర్ పెంచాల, కాలిఫోర్నియా రీజినల్ ప్రెసిడెంట్ చంద్ర ఆవుల, వైస్ ప్రెసిడెంట్ అఖిలేష్ కొండ్రా, సెక్రటరీ వినయ్ కల్లూరి, జాయింట్ సెక్రటరీ నవీన్ ముత్యాల, జాయింట్ ట్రెజరర్ అశ్వని పడ్తే, మహిళా విభాగం చైర్‌పర్సన్ అర్చన పెంచాల, కో-చైర్‌పర్సన్ భాగ్య ద్యావర్ తదితర జీఎంఏ నాయకులు, కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. అలాగే ఏపీటీఏ (APTA) వ్యవస్థాపకుడు శ్రీనివాస్ చిమటా ముఖ్య అతిథిగా పాల్గొనగా, ఏపీటీఏ కార్యవర్గ సభ్యులు కూడా వేడుకల్లో పాల్గొన్నారు.

### చంద్ర ఆవుల కృతజ్ఞతలు

ఈ సందర్భంగా జీఎంఏ కాలిఫోర్నియా రీజినల్ ప్రెసిడెంట్ చంద్ర ఆవుల మాట్లాడుతూ.. అలై బలై అనేది కేవలం ఒక సాంస్కృతిక కార్యక్రమం మాత్రమే కాదని, అమెరికాలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న మున్నూరు కాపు కుటుంబాలను ఒకే కుటుంబంలా కలిపే ఆత్మీయ వేదిక అని పేర్కొన్నారు.

ఎక్కడ నివసిస్తున్నప్పటికీ మనమంతా ఒకే సమాజానికి చెందినవారమనే భావనను బలపరచడం, ఒకరికొకరు అండగా నిలవడం, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడం జీఎంఏ ప్రధాన లక్ష్యమని వివరించారు. ఈ వేడుకలను విజయవంతం చేయడానికి సహకరించిన కాలిఫోర్నియా కార్యవర్గ సభ్యులు, కుటుంబాలు, ముఖ్య అతిథులు, దాతలు, స్పాన్సర్లు, వాలంటీర్లు, సమాజ పెద్దలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### అమెరికావ్యాప్తంగా మున్నూరు కాపుల ఐక్యతే లక్ష్యం

గ్లోబల్ మున్నూరు అసోసియేషన్ అమెరికాలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న మున్నూరు కాపు కుటుంబాలను అనుసంధానం చేస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యా సంబంధిత కార్యక్రమాలు, వృత్తిపరమైన నెట్‌వర్కింగ్, కుటుంబ సంక్షేమం, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా సమాజ అభివృద్ధికి కృషి చేస్తోంది.

కాలిఫోర్నియాలో నిర్వహించిన అలై బలై--2026 విజయవంతం కావడం జీఎంఏ ఐక్యతా ప్రయత్నాలకు నిదర్శనంగా నిలిచింది. కార్యక్రమం ముగింపులో పాల్గొన్న కుటుంబాలు ఆనందాన్ని పంచుకుంటూ, భవిష్యత్తులోనూ సమాజ అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలని సంకల్పించాయి.

Together We Connect. Together We Grow. Together We Support.

ఐక్యతతో అనుసంధానం.. సమష్టిగా అభివృద్ధి.. పరస్పర సహకారంతో సమాజ పురోగతి అనే సందేశాన్ని అలై బలై--2026 వేడుకలు చాటిచెప్పాయి.

## స్నేహితుడికి అండగా నిలిచిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

### పక్షవాతంతో బాధపడుతున్న చిన్ననాటి స్నేహితుడిని మిత్రులతో కలసి పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన శంభీపూర్ క్రిష్ణ



కుత్బుల్లాపూర్ నవంబర్ 9(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధిలోని బౌరంపేట్ గ్రామంలో చిన్ననాటి మిత్రుడు గడిలా రవి ముదిరాజ్ పక్షవాతంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయనకు హఠాత్తుగా అనారోగ్యం కలగడం పట్ల విచారం వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే తన మిత్రునికి ఇలా జరగడం బాధాకరమని, దీపావళి పండుగ సందర్భంగా రవి జీవితంలో మళ్లీ వెలుగులు నిండాలని, ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని వారి కుటుంబంలో ఆరోగ్యం, ఐశ్వర్యం, సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కష్ట సమయంలో వారు కుటుంబసభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో నాయకులు, మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



కుత్బుల్లాపూర్ నవంబర్ 9(వాయిస్ టుడే ): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, డీసీసీ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డీసీసీ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారుల చిరునవ్వుల్లోనే నిజమైన ఆనందం: డా. సత్యం శ్రీరంగం

### చీర్స్ ఫౌండేషన్ చిన్నారుల మధ్య సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన, దీపావళి వేడుకలు

కూకట్ పల్లి : నవంబర్9(వాయిస్ టుడే): తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో కైతలాపూర్‌లోని చీర్స్ ఫౌండేషన్ చిన్నారుల మధ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిన్నారులతో కలిసి టపాసులు కాల్చి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ చిన్నారుల చిరునవ్వుల్లోనే నిజమైన ఆనందం ఉందని, వారి సేవలోనే జీవితానికి సార్థకత లభిస్తుందని అన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర ప్రగతి కోసం ఆయన మరింత సమర్థవంతంగా పనిచేయాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ




కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, బచ్చు మల్లి, కుమార్ యాదవ్, మణికంఠతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ బగాయత్తులో గల కాలభైరవుని ఆలయంలో భక్తి శ్రద్ధలతో హోమం కార్యక్రమంలో కూర్చొని ప్రత్యేక పూజలు చేస్తున్న "వాయిస్‌టుడే సీనియర్ రిపోర్టర్ "మండవ శ్రీశైలం..అనంతరం ఆలయానికి వచ్చిన అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కు ఆలయ విశిష్టత కోసం వివరిస్తున్న దృశ్యం.

- ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)





# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

## – పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. సిద్దం.ఉజ్వల్ రెడ్డి

జహీరాబాద్,వాయిస్ టుడే నవంబర్09: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ శ్రీ.ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని జహీరాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి.హాజరై కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సంతోషంగా నిండు నూరేళ్లు జీవిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహ్మద్ యునూస్,వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి,మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కండెం.నర్సింహులు,సీనియర్ నాయకులు పట్లోళ్ళ.శ్రీకాంత్ రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఖాజా మియా,కౌన్సిలర్లు జమిలాొద్దిన్,రంగా అరుణ్ కుమార్, జహీంగిర్,వకీల్,హక్రం,నిజాం,మరియు యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు బర్మత్,డాక్టర్ చంద్రశేఖర్,మాధవఱ రెడ్డి,నవీద్,సమి,శ్రీనివాస్ నాయక్ మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# హలో పశు సంపాదన పెంచాలి

## ఎల్లో నీ నో పకృతి వైపరీతం

## సింగూరు నీరు మెదక్

## జిల్లా వాసులకే వర్తింప జేయాలి

## మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి

## వివేక్ వెంకటస్వామి

నర్సాపూర్ (వాయిస్ టుడే) : పశు సంపదను పెంచాలని ఎలో నీ నో ఒక ప్రకృతి వైపరిత్వం అని సింగూరు జిల్లాలు మెదక్ జిల్లా వాసుల అవసరాలకు వినియోగిస్తామని జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు వివేక్ వెంకటస్వామి తెలిపారు.నర్సాపూర్ నియోజకవర్గంలో రామచంద్రపురం గ్రామంలో సోమవారం నాడు పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పశు చికిత్స అవగాహన కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు నర్సాపూర్ శాసన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డిలతోపాటు కలిసి పాల్గొన్నారు జిల్లాలో పశువులకు గొర్రెలకు మేకలకు అందుతున్న వైద్య సౌకర్యాల గురించి పశువైద్యులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా గొర్రెల కాపరులు కి గొర్రె బహుకరించారు ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ జిల్లాలో పశుసంపద పెంచి రైతులు అదనపు ఉపాధి మార్గాలను ఏర్పరచుకోవాలన్నారు హెల్ నీ నో ఒక ప్రకృతి వైపరితం అని దానిని అందరూ కలిసికట్టుగా ఎదుర్కోవాలన్నారు రైతులందరూ వారికి బదులు ప్రత్య మాయ పంటలను వైపు దృష్టి సాధించాలని ఆయన తెలిపారు భూగర్భ జలాలు తగ్గిపోయాయని రాబోయే రోజుల్లో తాగునీటికి ఇబ్బంది పడవలసి వస్తుందన్నారు రాష్ట్రవ్యాప్తంగా 35 లక్షల బోర్వెల్స్ ఉన్నాయని అక్టోబర్ నెలలో 20వేల మెగావాట్లు విద్యుత్ ఉపయోగిస్తామన్నారు ప్రత్యమాయ పంటలు వేయకపోతే పంట నష్టం వాటిల్లి ప్రమాదం ఉందన్నారు హెల్ నీ నో ప్రభావాన్ని ఎదుర్కోవడం కోసం అన్ని పార్టీలతో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి ప్రధానమంత్రిని కలిసి సాయం చేయాలని అడుగుతామన్నారు గతంలో తన తండ్రి కాక వెంకటస్వామి సాగునీటి కోసం





చాలా ప్రయత్నించారని ఆయన గుర్తు చేశారు మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పశు సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని నేషనల్ లైవ్ టాక్ మిషన్ ద్వారా గ్రామాలలో పశు సంపాదన పెంచేందుకు గాలికుంట నివారణకు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు చాలా తక్కువగా ఉందని కేంద్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగు కోసం అనేకపోత్సవాలు అందిస్తున్నట్లు ఎంపీ వివరించారు జిల్లాలో ఉన్న సింగూరు నీటిని మెదక్ జిల్లాకు మాత్రమే ఉపయోగించాలన్నారు హైదరాబాద్ నగరానికి 4 మార్గాలు అయిన ఎల్లంపల్లి గోదావరి నాగార్జునసాగర్ హిమాయత్ నగర్ నుంచి తాగునీటి అవసరాలు తీర్చే అవకాశాలు ఉన్నాయని మెదక్ కు మాత్రం సింగూరు ఒకటే ఉందన్నారు మెదక్ జిల్లా ప్రజలకు మంచినీటి కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ పశుసంపద పెరగాలంటే పశు సంతను ఉత్పత్తి పెంచాలన్నారు పశువులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆమె వివరించారు ప్రత్యమాయ పంటల సాగు కోసం రైతులకు అవగాహన కల్పించాలన్నారు పశువర్ధ శాఖలో సిబ్బంది కొరత ఉన్నందున ఆ కొరతను తీర్చాలన్నారు సాగునీటిని పరిశ్రమలకు వినియోగించకుండా జిల్లా ప్రజల అవసరాల కోసం వినియోగించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి తెలిపారు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ ఎల్ నీ నో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సమగ్రమైన ప్రణాళికతో ముందుకు వెళ్లనట్లు ఆమె వివరించారు ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి నర్సాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీరాజు యాదవ్ నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ జిల్లా పశువర్ధక శాఖ అధికారి ఆదిత్య వర్మ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నేడే ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం చేయండి

## కౌన్సిలర్ కారింగుల ఉమ అంజన్ గౌడ్



కోదాడ, నవంబర్ 9(వాయిస్ టుడే ప్రతినిధి): పేద,మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే ఉద్దేశంతో కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతి రెడ్డి ప్రోత్సాహంతో,కోదాడ పట్టణం 30 వ వార్డు కౌన్సిలర్ కారింగుల ఉమ అంజన్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ రోజు శంకర కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు.ఈ ఉచిత వైద్య శిబిరం 10వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కోదాడలోని కట్టకొమ్ముగూడెం రోడ్డులో ఉన్న క్రాంతి స్కూల్ వద్ద నిర్వహిస్తున్నామని,ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ కారింగుల ఉమ అంజన్ గౌడ్ తెలిపారు. ఈ శిబిరంలో కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించి, కంటిలో శుక్లాలు,కంటి మీద కండ పెరుగుదల తదితర సమస్యలను గుర్తించనున్నారు.అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించడంతో పాటు,అనంతరం అవసరమైన వైద్య సేవలు కూడా అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.శిబిరానికి వచ్చే వారు ఆధార్ కార్డు,రేషన్ కార్డు జిరాక్స్ లను తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. మరిన్ని వివరాలకు చలిగంటి ప్రసాద్ (90326 69015), స్టాలిన్ (63015 90525) నంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

# ప్రజల జీవితాల్లో దీపావళి వెలుగులు నిండాలి

## రాంపూర్ గ్రామ సర్పంచ్ అనిత హనుమాన్లు



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి వాయిస్ టుడే న్యూస్, నవంబర్ 9: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా పిట్లం వ్యాప్తంగా మరియు రాంపూర్ గ్రామ ప్రజలందరికీ గ్రామ సర్పంచ్ అనిత హనుమాన్లు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. లక్ష్మీదేవి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. దీపావళి వెలుగులు ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన ఆశలు, ఆనందాలు నింపాలని, గ్రామ ప్రజలందరూ ఐకమత్యంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకున్నారు.

# శ్రీ ఉమామహేశ్వరాలయంలో వైభవంగా అమావాస్య వేడుకలు

## విశేష పూజలు భక్తులకు అన్నదానం



మక్తల్ , నవంబర్ 09 వాయిస్ టుడే ప్రతినిధి: దీపావళి అమావాస్య పర్వదినం కార్తీకమాసం ప్రారంభం సందర్భంగా మక్తల్ పట్టణంలోని ఆజాద్ నగర్ లో వెలిసిన శ్రీ ఉమామహేశ్వరాలయం లో అమావాస్య వేడుకలు వైభవంగా జరిగాయి.సోమవారం మహాలయ అమావాస్య సందర్భంగా ఆలయ అర్చకులు సిద్దరామయ్య స్వామి,మహేష్ స్వామి ఆధ్వర్యంలో తెల్లవారుజామున 4 గంటల నుండి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు .ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామి వారికి అభిషేకాలు చేయించి మొక్కలు చెల్లించుకున్నారు. అభిషేకం విశేష పూజలు అనంతరం స్వామివారికి విశేష అలంకరణ గావించారు .అలంకరణ అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలను నిర్వహించారు. తదుపరి మహా మంగళహారతి అనంతరం బిలకంటి శ్రీలత శ్రీనివాస్ దంపతులు అన్నదాన కర్తలుగా వ్యవహరించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బి.ఆంజనేయులు సూర్య ,చిన్న కృష్ణయ్య ,పోలేపల్లి అనంత కుమార్,జానమొల్ల పాపిరెడ్డి, నవీన్ , పి .నాగరాజు, సివి.నాని ,వంశీ ,రవి,బి.ఆంజనేయులు,గుడిగండ్ల నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దీపావళి సంబరాలు







నర్సాపూర్ (వాయిస్ టుడే) : హత్నూర మండలం సదుల నగర్ గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు ఇంటిని దీపాలతో అలంకరించి దీపాలు వెలిగిస్తూ బానాసంచ కాలుస్తూ కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల మధ్య వేడుకల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా సాదుల నగర్ గ్రామపంచాయతీ మాజీ సభ్యులు వన్నరి గారి వీరేశం మాట్లాడుతూ దీపాలు పండుగ ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు ప్రతి ఇంట ఆనందాలు ప్రతి కుటుంబం సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన తెలిపారు చీకటిపై వెలుగు చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతికంగా నిలిచే దీపాలు పండుగ ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు అవకాశాలు విజయాలను తీసుకురావాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

### జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నర్సాపూర్ అసెంబ్లీకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుమ్మరి బిక్షపతి

నర్సాపూర్ (వాయిస్ టుడే) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని హత్నూర మండల పరిధిలోని మధుర గ్రామంలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కుమ్మరి బిక్షపతి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బిక్షపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి జన్మదిన వేడుకల్లో పాల్గొని ఎంతో సంతోషకరమైన ఆయన తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన ఆకాంక్షించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమం అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఎన్నికల హామీలను ఒకటొకటిగా అమలు చేస్తుందని ఆయన పేర్కొన్నాడు పేదలు రైతులు మహిళలు యువత సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యమని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గుండ్ల మాచినూర్ మొక్కల గూడెం గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి

నర్సాపూర్ (వాయిస్ టుడే) : నర్సాపూర్ నియోజకవర్గంలో హత్నూర మండల పరిధిలోని గుండ్లమాచనూరు బొక్కల గూడెం గ్రామాలలో సోమవారం నాడు వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి తెలిపారు రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే సూచించారు కొనుగోలు ప్రక్రియలు రైతులకు ఇలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తేవాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి గుండ్ల మా చిన్నూర్ సర్పంచ్ శ్రీహరి ఉప సర్పంచ్ శంకర్ వార్డు సభ్యులు గ్రామస్తులు గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు



## క్రైస్తవులపై దాడులను వెంటనే అరికట్టాలి

### పాస్టర్స్ అసోసియేషన్ డిమాండ్

### మత స్వేచ్ఛకు భంగం కలిగిస్తే ఉక్కుపాదం మోపాలి

### అల్మాస్‌గూడ దాడి ఘటనను తీవ్రంగా ఖండించిన సంఘ నాయకులు

### దాడులు ఆపకపోతే భవిష్యత్తులో ఉద్యమాలు తప్పవని హెచ్చరిక

జహీరాబాద్ వాయిస్ టుడే నవంబర్ 09: జహీరాబాద్ రంగారెడ్డి జిల్లా అల్మాస్‌గూడలో మత ప్రచారం పేరుతో ఇద్దరు దళిత క్రైస్తవ మహిళలపై కొందరు మతోన్మాదులు విచక్షణారహితంగా దాడి చేయడాన్ని జహీరాబాద్ నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పాస్టర్ కె. రమేష్ బాబు మాట్లాడుతూ, తెలుగు రాష్ట్రాల్లో---ముఖ్యంగా తెలంగాణలో---క్రైస్తవులపై దాడులు రోజురోజుకూ పెరిగిపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 పౌరులందరికీ ప్రాథమిక హక్కుగా మత స్వేచ్ఛను, తమ విశ్వాసాలను ప్రచారం చేసుకునే హక్కును కల్పించిందని, అలాంటి హక్కును మతోన్మాదంతో కాలరాయడం రాజ్యాంగంపై జరుగుతున్న దాడి అని ఆయన స్పష్టం చేశారు. ఎవరికి నచ్చిన మతాన్ని వారు ఆచరించే, ప్రకటించుకునే స్వేచ్ఛ ప్రజాస్వామ్యంలో ఉందని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని దాడులకు తెగబడటం గర్హనీయమని మండిపడ్డారు.

సంగారెడ్డి జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పాస్టర్ ఎం.ఎస్. పాల్ మాట్లాడుతూ, యేసుక్రీస్తు ప్రేమ సందేశంతో దేశవ్యాప్తంగా విద్యా, వైద్య రంగాల్లో క్రైస్తవులు నిస్వార్థ సేవలందిస్తున్నారని గుర్తుచేశారు. అలాంటి సమాజంపై దాడులకు పాల్పడటం అత్యంత సిగ్గుచేటని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు మరియు పోలీసు యంత్రాంగం తక్షణమే స్పందించి, మతోన్మాద శక్తులపై కఠిన చట్టాల కింద కేసులు నమోదు చేసి సమాజంలో శాంతిభద్రతలను కాపాడాలని డిమాండ్ చేశారు. దాడులను నిలువరించకపోతే భవిష్యత్తులో హక్కుల సాధన కోసం పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని పలువురు పాస్టర్లు, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు మరియు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బియ్యం ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి : అన్నేమల్ల సురేష్

### కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతి

కరీంనగర్,నవంబర్ 9(వాయిస్ టుడే): జిల్లాలో బియ్యం ధరలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో, సామాన్య ప్రజలపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించాలని కోరుతూ ఎంఐఎం నాయకుడు అన్నేమల్ల సురేష్ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఎల్‌నినో ప్రభావం,వాతావరణ పరిస్థితులు, మార్కెట్‌లో ధరల పెరుగుదల వంటి కారణాలను చూపిస్తూ కొంతమంది బియ్యం హోల్‌సేల్ వ్యాపారులు, రిటైల్ దుకాణదారులు,సూపర్ మార్కెట్లు,షాపింగ్ మాల్స్‌లో బియ్యం ధరలు పెంచుతున్నట్లు వినియోగదారుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. బియ్యం ప్రతి కుటుంబానికి నిత్యావసర ఆహార పదార్థమని, ధరల పెరుగుదల పేరుతో సామాన్య ప్రజలపై అదనపు భారం మోపకుండా అధికారులు కఠిన పర్యవేక్షణ చేపట్టాలని అన్నేమల్ల సురేష్ జిల్లా కలెక్టర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో రొండి అరుణ్ కుమార్,కోట శ్యామ్,చిగ్రీ గౌతమ్, వాజీద్ ఖాన్,బండారి హరీష్,కుంట సాయికుమార్ పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇంట్లో తొలి దీపావళి సంబరాలు

### లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ చింతలగట్టు శివరాజ్

జహీరాబాద్ వాయిస్ టుడే , నవంబర్ 09 : సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తమ సొంతింట్లో తొలి దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు గ్రామ సర్పంచ్ చింతలగట్టు శివరాజ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి వారి ఇళ్ల ముందు దీపాలు వెలిగించి దీపావళి సంబరాల్లో పాల్గొన్నారు. సొంతింటి కల సాకారం కావడంతో లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. తమ సొంతింట్లో తొలి దీపావళి జరుపుకోవడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఇళ్ల ముందు ఫొటోలు దిగి, వాటిని ఇందిరమ్మ ఇళ్ల యాప్‌తో పాటు సామాజిక మాధ్యమాల్లో పంచుకోవాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో అభిషేకం, సుదర్శన హోమం

ఖమ్మం, నవంబర్ 9 ( వాయిస్ టుడే ): ఖమ్మం బ్రాహ్మణ బజార్ శ్రీ భూనీలా సమేత లక్ష్మీనరసింహ దివ్య స్వామి దేవాలయంలో సోమవారం స్వాతి నక్షత్రం సందర్భంగా మూలమూర్తులకి నవ కలశాలతో అభిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రతి అమావాస్య సందర్భంగా వైభవంగా సుదర్శన హోమం ఘనంగా నిర్వహించారు. సుదర్శన హోమంలో, ఆలయ చైర్మన్ రాయపూడి పద్మనాభం దంపతులు, వజ్రపు గోవర్ధన్ దంపతులు, వాలి సురేష్ బాబు దంపతులు, పాల్గొన్నారు. క్రమం తప్పకుండా, దేవాలయంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, స్వామి కార్యక్రమాలలో భక్తులు విశేషంగా పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని కార్యక్రమ నిర్వాహకురాలు చోడవరపు సరోజినమ్మ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కొదుమూరి సుధారాణి , మిట్టపల్లి లక్ష్మి, దేవత తాయారమ్మ , ఆకుల మంజుల, కరుణ , ఉష, భక్తులు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు శేషు కుమార్, శ్రీనివాసచార్యులు, రవి కిరణ్ కుమార్ యధావిధిగా సేవలు అందించారు.



## విలేకరులను అన్నివిధాల ఆదుకోవాలి

### జర్నలిస్టుల హక్కుల సాధనకు కృషి చేయాలి



తొర్రూరు, నవంబర్ 9 వాయిస్ టుడే : అక్రిడిటేషన్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ ప్రభుత్వ గుర్తింపు కలిగిన పత్రికల్లో పనిచేసే రిపోర్టర్లను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని.. జర్నలిస్టు సంఘాలు కూడా సభ్యత్వం కోసమే సంఘంలో చేర్చుకోవడం కాకుండా ఉచిత వైద్యం ఉచిత విద్య అన్ని ప్రైవేటు ఆసుపత్రులు అన్ని ప్రైవేటు స్కూళ్లలో అందించే విధంగా సంఘటితంగా కృషి చేయాలని సీనియర్ వర్కింగ్ జర్నలిస్ట్ కొమ్మనబోయిన యాకయ్య, మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా నాయకులు వెల్తూరి పూర్ణ రామ్ చందర్ లు కోరారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఆస్పత్రిలో వైద్యం చేయించుకుని ఇంటికి వచ్చిన మన ప్రగతి రిపోర్టర్ రాయిశెట్టి ఉపేందర్ ను తొర్రూరు పట్టణ కేంద్రంలోని అతని స్వగృహంలో సోమవారం వర్కింగ్ జర్నలిస్టులు ప్రమార్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ గుర్తింపు కలిగిన పత్రికల్లో పనిచేసే రిపోర్టర్లకు అన్ని ప్రైవేట్ ఆస్పత్రుల్లో రిపోర్టర్గా పనిచేసే వ్యక్తితో పాటు అతని కుటుంబ సభ్యులందరికీ అన్ని రకాల ఉచిత వైద్యం అందించాలని.. అంతేకాకుండా రిపోర్టర్గా పనిచేసే ప్రతి విలేకరికి పాఠశాలల్లో ఉచిత విద్యా సౌకర్యం కల్పించే విధంగా జర్నలిస్టు సంఘాలు సంఘటితంగా కృషి చేయాలని అన్నారు. జర్నలిస్టు సంఘం సభ్యత్వం కోసం అవసరంలేని అక్రిడేషన్ కార్డు వైద్యం విద్యల కోసం అక్రిడేషన్ కార్డు ప్రామాణికం చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. జర్నలిస్ట్ సంఘాలు అన్ని సంఘటితమై ఇలాంటి హక్కులను సాధించేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ పరామర్శలో జర్నలిస్ట్ మహంకాళి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## తొర్రూరు డివిజన్‌లో ఘనంగా దీపావళి సంబరాలు

### దీపాల కాంతులతో విరాజిల్లిన లోగిళ్లు

తొర్రూరు , నవంబర్ 9 వాయిస్ టుడే : తొర్రూరు డివిజన్ కేంద్రంతో సహా డివిజన్ పరిధిలోని అన్ని మండలాలు, గ్రామాల్లో ప్రజలు ఆది, సోమవారాల్లో రెండు రోజులపాటు దివ్వెల పండుగ దీపావళి పర్వదిన వేడుకలను సంప్రదాయబద్ధంగా, అత్యంత ఘనంగా, ఆనందో త్సాహాలతో జరుపుకున్నారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం తెల్లవారుజామున ఆడపడుచులు తమ సోదరులకు ప్రత్యేకంగా దీపావళి మంగళహారతులు ఇచ్చి తమ సోదరులకు సకల శుభాలు జరగాలని , వారి జీవితాల్లో వెలుగులు నిండాలని , వారు ప్రతీ రంగంలో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశీర్వదించారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని వ్యాపార సంస్థల్లో, ఇండ్లలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. సాయంత్రం పూట ఇంటిల్లిపాది ఒకేచోట చేరి ఉత్సాహంగా దీపావళి బాణాసంచ, టపాసులు కాలుస్తూ ఆనందోత్సాహాలతో కేరింతలు వేశారు. దీపావళి పండుగ సందర్భంగా ప్రజలు అలంకరించుకున్న విద్యుత్ దీపాలు, దీప ప్రమిదలతో ప్రతి ఇల్లు దీప కాంతులతో విరాజిల్లింది. తొర్రూర్ డివిజన్ పరిధిలోని అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో దీపావళి పర్వదిన వేడుకలు అంబరాన్నంటాయి. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలు తమ ఇళ్ళ ముందు అందమైన రంగులతో రంగవళ్ళులు తీర్చిదిద్దారు. వ్యాపారస్తులు తమ తమ వ్యాపార, వాణిజ్య సంస్థల్లో సంప్రదాయ బద్ధంగా లక్ష్మీ పూజలు నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బాణాసంచా దుకాణాలు బాణాసంచా కొనుగోలు కోసం వచ్చిన పిల్లలు, యువకులతో సందడిగా కనిపించాయి. మొత్తం మీద దివ్వెల పండుగ దీపావళి పర్వదిన వేడుకలు డివిజన్ వ్యాప్తంగా అత్యంత ఘనంగా జరిగాయి.

## నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సిసి రోడ్డు ప్రజలకు అందుబాటులోకి తేవాలి

### బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు

కరీంనగర్, నవంబర్ 09(వాయిస్ టుడే): అభివృద్ధి పనులలో ఎక్కడ నాణ్యత లోపం రాకుండా వర్షం నీరు సులువుగా వెళ్లేల లెవెల్స్ పాటిస్తూ ప్రజలకు అందమైన సిసి రోడ్డు అందుబాటులోకి తేవాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్,మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు తెలిపారు.కరీంనగర్ నగరపాలక సంస్థ 42 వ డివిజన్ భగత్ నగర్ లో సోమవారం పలు అభివృద్ధి పనులను యాదగిరి సునీల్ సునీల్ రావు ప్రారంభించి పర్యవేక్షించారు. 60 లక్షల రూపాయలతో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని అన్నారు.ఇదే క్రమంలో జరుగుతున్న పనులను పర్యవేక్షించి తగిన సూచన సలహాలు చేశారు. వర్షం నీరు సులువుగా పోయే విధంగా,నాణ్యతలో ఎక్కడ లోపం రాకుండా సిసి రోడ్డు త్వరగా ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ గట్టు స్వామి,వర్క్ ఇన్స్పెక్టర్ ఖాలీద్ పాల్గొన్నారు.



# అభివృద్ధి చేయాలనే తపనతో పని చేస్తున్నాం

**లేని వివాదాలను సృష్టించి అభివృద్ధిని ఆపాలనుకుంటున్నరు**

**డంపింగ్ యార్డ్ సమస్యకు పరిష్కరిస్తున్నాం**

**బీఆర్ఎస్ పాలనలో డంపింగ్ యార్డ్ సమస్యను పట్టించుకోలేదు**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి**

**రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన కేంద్ర మంత్రి**



కరీంనగర్,నవంబర్ 09(వాయిస్ టుడే): కరీంనగర్ ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలనే తపనతో అహర్నిశలు కష్టపడుతుంటే,కొంత మంది తమ కాళ్లలో కట్టెలు పెట్టి అభివృద్ధిని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు.బీఆర్ఎస్ పాలనలో కరీంనగర్ అభివృద్ధిలో భాగంగా కేంద్రం అనేక పనులకు నిధులు మంజూరు చేసినా రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడంతో ఆ నిధులన్నీ మురిగిపోయి అభివృద్ధి ఆగిపోయిందన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నంత కాలంలో డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించలేకపోయిందన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు అమ్రుత్ స్కీం కింద రూ.17 కోట్లు, యూసీఎఫ్ స్కీంలో భాగంగా రూ.80 కోట్ల నిధులతో పనులు మొదలు పెడుతున్నామని చెప్పారు.అందులో భాగంగా రూ.17 కోట్లతో టెండర్ పనులను ప్రారంభిస్తే లేనిపోని వివాదాలు సృష్టించి అడ్డుకోవాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కరీంనగర్ ప్రజలతోపాటు అభివృద్ధిని కాంక్షించే వాళ్లంతా వాస్తవాలు గ్రహించాలని, చిల్లర వేషగాళ్ల ట్రాపులో పడొద్దని కోరారు.రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్,నగర మేయర్ కొలగాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ సునీల్ రావు,కార్పొరేటర్లు,స్థానిక నేతలతో కలిసి కరీంనగర్ లో పలు అభివృద్ధి పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా రాంనగర్ డివిజన్ లో రూ.1.5 కోట్ల వ్యయంతో రూపొందించిన బాక్స్ టైప్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూఅభివృద్ధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కళ్లు. గతంలో జరిగిన పరిస్థితికి,ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధికి ఉన్న తేడాను గమనించండి.కేంద్రం నుండి నిధులు తేవడంతోపాటు మ్యాచింగ్ గ్రాంట్ మంజూరుతో రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తోంది.రాష్ట్ర ప్రభుత్వం కూడా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి విషయంలో సహకరిస్తోంది.డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం కోసం అమ్రుత్ స్కీం కింద రూ.17 కోట్లతో పనులకు టెండర్ పనులు స్టార్ట్ అయ్యాయి. యూసీఎఫ్ కింద మరో రూ.80 కోట్లతో ఈ సమస్యను పరిష్కరించబోతున్నం.ఈ పనులకు సంబంధించి టెండర్ ప్రాసెస్ మొదలైన క్రమంలో ఈ అంశాన్ని వివాదస్పదం చేసి ఆ పనులను అడ్డుకునేందుకు కొన్ని శక్తులు పదేపదే కుట్రలు చేస్తున్నాయి.పని చేసే వాళ్ల కాళ్లల్లో కట్టెలు పెడుతూ ఇబ్బంది పెడుతున్నాయి.వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు పని చేయరు. ఇప్పుడు మేం చేస్తుంటే అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నాయి.అట్లాంటి వాళ్ల విషయంలో జాగ్రత్తగా ఉండి బుద్ధి చెప్పాల్సిన బాధ్యత ప్రజలపై ఉంది. టెండర్ పనుల విషయంలో నిబంధనల ప్రకారం అధికారులు వ్యవహరించాలి.గతంలో కరీంనగర్ మేయర్ గా డి.శంకర్ ఉన్న సమయంలో ప్రతి చోట డెంగ్యూ ఉందంటూ లేనిపోని వివాదాలు స్రుష్టించి, దుష్ప్రచారం చేసి కరీంనగర్ పేరును చెడగొట్టేందుకు యత్నించారు.దయచేసి చిల్లరగాళ్ల ట్రాపులో పడొద్దు.మేం అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఉన్నాం. చిల్లర వేషాల వేసే వాళ్ల గురించి టైం వేస్ట్ చేసుకోవద్దు.ఎందుకంటే మ్యాచింగ్ గ్రాంట్ఇవ్వకపోవడంవల్ల బీఆర్ఎస్ హయాంలో నిధులు వెనక్కుపోయి అభివృద్ధి ఆగిపోయిన విషయం ప్రజలందరికీ తెలుసు.ఇప్పుడు ఎన్నికల్లేవు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా కలిసి రావాలి.కరీంనగర్ అభివృద్ధి చేయాలని తపనతో పనిచేస్తున్నా. అందులో భాగంగా కరీంనగర్ కార్పొరేషన్ లోని గల్లీగల్లీలో ఇంటర్నల్ రోడ్లను ఏడాదిలో పూర్తి చేయాలని నిర్ణయించాం. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుతున్నా అన్నారు.



## జిల్లాలో ఎన్ఎల్ఎం పథకం అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి: బండారి శేఖర్

కరీంనగర్, నవంబర్ 09(వాయిస్ టుడే): జిల్లాలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ పథకం అమలులో జరిగినట్లు అనుమానిస్తున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ నిధులను కాపాడాలని కోరుతూ,ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బద్రినేత కలసి జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం,రైతుల ఆదాయాన్ని పెంచడం,పశుసంవర్ధక రంగాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యంగా అమలు చేస్తున్న ఎన్ఎల్ఎం పథకం కరీంనగర్ జిల్లాలో అక్రమాలకు వేదికగా మారుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.జిల్లాలో సుమారు 40 మంది లబ్ధిదారులకు గొర్రెలు,కోళ్ల పెంపకం ప్రాజెక్టుల కింద ఒక్కో ప్రాజెక్టుకు సుమారు రూ.కోటి వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించినట్లు తెలుస్తోందని తెలిపారు. ఇందులో రూ.50 లక్షల ప్రభుత్వ సబ్సిడీ, రూ.40 లక్షల బ్యాంకు రుణం,రూ.10 లక్షల లబ్ధిదారుడి పెట్టుబడి ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ నిధుల వినియోగంపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉందన్నారు.98 శాతం మంది లబ్ధిదారులు ప్రాజెక్టు రిపోర్ట్ కు అనుగుణంగా షెడ్ లు వేయలేదని,గొర్రెలు,మేకలు మరియు కోళ్లు లేకుండానే పాత్ర పశుసంవర్ధక శాఖ అధికారులు,బ్యాంక్ అధికారులు లబ్ధిదారులతోకలసి పెద్ద ఎత్తున అవినీతికి పలుపడ్డారని అన్నారు.అవినీతికి పాలుపడ్డ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆమోదించిన ప్రాజెక్టు నివేదికలకు అనుగుణంగా షెడ్ల నిర్మాణాలు చేపట్టకపోవడం,పాత షెడ్లను కొత్త నిర్మాణాలుగా చూపించడం,క్షేత్రస్థాయిలో గొర్రెలు,కోళ్లు లేకున్నా ఉన్నట్లు చూపించడం,తప్పుడు ఫోటోలు, బిల్లులు,నివేదికలు సమర్పించినట్లు అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా, నిజమైన అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా రాజకీయ,అధికారిక ఒత్తిళ్లకు తావులేకుండా నిష్పక్షపాత విచారణ జరపాలని బండారి శేఖర్ డిమాండ్ చేశారు.

## నాగేశ్వర్ గాలిపల్లికి ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డు



కరీంనగర్, నవంబర్ 09(వాయిస్ టుడే): స్వర్ణ భారతి సంస్థ సహ వ్యవస్థాపకులు, ఇగ్నైట్ ఫౌండర్, ప్రముఖ సైకాలజిస్ట్ డీజీ నాగేశ్వర్ గాలిపల్లి ప్రతిష్టాత్మకమైన డా.ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపికయ్యారు.2047 నాటికి గ్రామీణ విద్యార్థులను దేశం గర్వించదగ్గ గొప్ప పౌరులుగా తీర్చి దిద్దడానికి గత 18 సంవత్సరాల నుండి ఇగ్నైట్ ప్రోగ్రాం ద్వారా చేస్తున్న శిక్షణ కార్యక్రమాలు మరియు యువత డ్రగ్స్ వ్యసన విముక్తి కోసం నాగేశ్వర్ రూపొందించిన ఆధ్యాత్మిక, మానసిక అవగాహన ప్రోగ్రాం 'స్పార్క్'లతో నిరంతరం చేస్తున్న కృషికి గుర్తింపుగా నాగేశ్వర్ ను ఉత్తరప్రదేశ్ లోని అయోధ్యకు చెందిన త్రేతాయుగ ఫౌండేషన్ ఈ అవార్డుకు ఎంపిక చేశారు.వచ్చే డిసెంబర్ నెలలో ఢిల్లీ లో జరిగే కార్యక్రమంలో నాగేశ్వర్ కు అవార్డును ప్రధానం చేయనున్నారు.



## అభివృద్ధికి ఎవరు అడ్డం పడుతున్నారో కేంద్ర మంత్రి బండి సంజయ్ బహిర్గతం చేయాలి

**మాజీ మేయర్ రవీందర్ సింగ్**

కరీంనగర్, నవంబర్ 09(వాయిస్ టుడే): నగర అభివృద్ధికి ఎవరు అడ్డంకులు సృష్టిస్తున్నారో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బహిర్గతం చేయాలని మాజీ మేయర్,రాష్ట్ర సివిల్ సప్లై మాజీ చైర్మన్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ సింగ్ డిమాండ్ చేశారు.ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వంలో బిఆర్ఎస్ అధికారంలో లేదని,బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు రెండు కలిసే ఉండి కొత్త డ్రామాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ అభివృద్ధికి అడ్డుపడుతున్న వారి పేర్లు బహిర్గతం చేసి వాటిపై చర్యలు తీసుకోవాలని,లేదంటే ప్రజలకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.



## స్వంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

**పేదల కండ్లల్లో దీపావళి వెలుగులు**

**మొట్టమొదటి దీపావళి ఆనందంగా జరుపుకున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు**

**సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

కరీంనగర్,నవంబర్ 09(వాయిస్ టుడే): ఇల్లులేని ప్రతిఒక్క కుటుంబానికి స్వంత ఇల్లు నిర్మించి ఇవ్వాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ గృహాలను మంజూరు చేసిందని,ఇళ్లు పూర్తయిన తర్వాత వచ్చిన మొదటి దీపావళి పండుగను లబ్ధిదారులు ఎంతో సంతోషంగా జరుపుకున్నారని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.కరీంనగర్ రూరల్ మండలం బహదూర్ఖాన్ పేట్ మరియు దుబ్బపల్లి గ్రామాలలో నరేందర్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి దీపాలు వెలిగించి టపాకాయలు పేల్చి సంబరాలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లు లేని ప్రతి కుటుంబానికి స్వంత ఇల్లు కట్టిస్తామని చెప్పి మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంజూరు చేయడం జరిగిందని నిర్మించుకున్న లబ్ధిదారులకు ఇది మొట్టమొదటి దీపావళి పండుగ అని లబ్ధిదారులు ఎంతో సంతోషంగా స్వంత ఇంటిలో దీపావళి పండుగ జరుపుకోవడం అందులో మేము భాగస్వాములం కావడం ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో బహదూర్ఖాన్ పేట్ మరియు దుబ్బపల్లి సర్పంచులు గుర్రం సంధ్య తిరుపతిరెడ్డి,మోతె ప్రశాంత్ రెడ్డి,ఉప సర్పంచులు తప్పట్ల రమేష్,అలువాల శ్రీకాంత్, సెక్రటరీలు మహేందర్,సుజాత, లబ్ధిదారులు బుర్ర మానస అనిల్,మోతె వెన్నెల,సిరిగిరి స్వరూప,జూబ్లీనగర్,చామన్ పల్లి సర్పంచులు కమల్ గౌడ్,బోగొండ ఐలయ్య,వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మసీదు వీధిలో రోడ్డు కష్టాలకు స్వస్తి

**50 లక్షలతో నూతన రహదారి నిర్మాణం**

**అశోక్ నగర్ కార్పొరేటర్ ఉమా రాణి వెంకటరమణకు మసీదు కమిటీ, కాలనీవాసుల ఘన సన్మానం**



కరీంనగర్, నవంబర్ 09(వాయిస్ టుడే): నగర పాలక సంస్థ 54 డివిజన్ అభివృద్ధిలో భాగంగా మసీదు వీధిలో రూ.50 లక్షల వ్యయంతో నూతన రహదారి నిర్మాణాన్ని పూర్తి చేశారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు సహకారంతో డివిజన్ అభివృద్ధి ఫండ్ నుండి రోడ్డు నిర్మాణం కోసం నిధులను కేటాయించి పనులను వేగవంతంగా పూర్తి చేశారు.గత కొన్ని రోజులుగా ఈ ప్రాంత ప్రజలు మసీదు వీధిలో రోడ్డు అధ్వాన్నంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.స్థానిక కార్పొరేటర్ గొట్టేముక్కుల ఉమారాణి వెంకటరమణ ఎన్నికల్లో గెలిచిన వెంటనే ఈ ప్రాంతంలోని స్థానిక ప్రజల కష్టాలను దృష్టిలో ఉంచుకుని, ప్రాధాన్యతా క్రమంలో మొదటి విడతగానే ఈ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు.దశాబ్దాల నాటి సమస్య తీరడంతో ఆ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ మేరకు ఆ ప్రాంతంలోని ప్రముఖులు మసీదు కమిటీ సభ్యులు కాలనీవాసులు స్థానిక కార్పొరేటర్ ఉమా వెంకటరమణ లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గొట్టేముక్కుల ఉమా రాణి వెంకటరమణ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి కార్యక్రమాల కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల వరకే రాజకీయాలకు పరిమితం కావాలని,డివిజన్ అభివృద్ధి కోసం అందరూ కలిసి వచ్చినప్పుడే సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని, డివిజన్ సమగ్రాభివృద్ధి జరుగుతుందని కార్పొరేటర్ గొట్టే ముక్కుల ఉమా రాణి వెంకటరమణ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# పీసీసీ అధికార ప్రతినిధిగా సిరాజ్ హుస్సేన్

**20 ఏళ్ల పార్టీ సేవలకు గుర్తింపు..**
**కీలక బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ అధిష్ఠానం**



కరీంనగర్, నవంబర్ 9 (వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీ కోసం రెండు దశాబ్దాలుగా అంకితభావంతో పనిచేస్తున్న కరీంనగర్‌కు చెందిన సీనియర్ నాయకుడు ఎస్‌కే. సిరాజ్ హుస్సేన్‌కు టీపీసీసీ అధికార ప్రతినిధిగా కీలక బాధ్యతలు అప్పగించారు. పీసీసీ మీడియా అండ్ పబ్లిసిటీ విభాగం చైర్మన్, ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఈ మేరకు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన నియామకంపై కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న సిరాజ్ హుస్సేన్ గత 20 ఏళ్లుగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా, జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యుడిగా, మహదేవ్‌పూర్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా వివిధ హోదాల్లో సేవలందించారు. ప్రస్తుతం భూపాలపల్లి నియోజకవర్గ టీపీసీసీ కోఆర్డినేటర్‌గా కొనసాగుతున్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి తెలంగాణవ్యాప్తంగా పాల్గొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థికి చీఫ్ ఎలక్షన్ ఏజెంట్‌గా వ్యవహరించడంతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పార్టీ అభ్యర్థుల విజయానికి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేశారు. గుల్బర్గా లోక్‌సభ ఎన్నికల్లో ఏఐసీసీ మైనారిటీ విభాగం పరిశీలకుడిగా, 2026 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో చుంచురా నియోజకవర్గ పరిశీలకుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. రాజకీయాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ఆయన చురుగ్గా పాల్గొన్నారు. అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు అందేలా కృషి చేశారు. కరోనా సమయంలో పేదలకు ఆహార పొట్లాలు, కూరగాయలు, మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేశారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. జర్నలిజం రంగంలోనూ ఆయనకు అనుభవం ఉంది. మహదేవ్‌పూర్ మండలంలో సాక్షి తెలుగు దినపత్రిక విలేకరిగా, మంథని నియోజకవర్గంలో చురకలు పత్రికలో, మానకొండూరు నియోజకవర్గంలో మున్సిఫ్ ఉర్దూ దినపత్రిక కరస్పాండెంట్‌గా పనిచేశారు.

**మరింత బాధ్యతగా భావిస్తున్నా: సిరాజ్ హుస్సేన్**

పీసీసీ అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించడం పట్ల సిరాజ్ హుస్సేన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను విశ్వసిస్తూ, పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తున్నానన్నారు. పదవులను ఆశించకుండా కార్యకర్తగా ప్రజల మధ్య ఉంటూ పార్టీ అప్పగించిన ప్రతి బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తించానని తెలిపారు. తన సేవలను గుర్తించి అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించడం ఆనందంగా ఉందని, దీనిని కేవలం గౌరవంగా కాకుండా మరింత బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తానన్నారు. పార్టీ విధానాలు, అధిష్ఠానం నిర్ణయాలు, ప్రజా సమస్యలను మీడియా ద్వారా సమర్థవంతంగా ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని చెప్పారు. ముఖ్యంగా కరీంనగర్ జిల్లా ప్రజల గొంతుకగా, పార్టీకి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తానని స్పష్టం చేశారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, పీసీసీ మీడియా అండ్ పబ్లిసిటీ విభాగం చైర్మన్, ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో పాటు సహకరించిన నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## గాంధీభవన్‌లో దీనబంధు దర్బార్

**ఎస్సీల నుంచి వినతులు స్వీకరించిన కవ్వంపల్లి**

హైదరాబాద్, నవంబర్ 09(వాయిస్ టుడే): గాంధీభవన్‌లో నిర్వహించిన దీనబంధు దర్బార్ కార్యక్రమంలో మానకొండూరు శాసనసభ్యులు, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని ఎస్సీ వర్గాల ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా పలువురు తమ వ్యక్తిగత,సామాజిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా దళితుల భూ సమస్యలు, భూముల ఆక్రమణలు,లీడ్ క్యాప్ భూములకు సంబంధించిన అంశాలతో పాటు వివిధ సమస్యలపై వినతులు సమర్పించినట్లు సమాచారం.ప్రజలు సమర్పించిన వినతులను పరిశీలించి సంబంధిత సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు.దళితుల సమస్యలను పార్టీ స్థాయిలో గుర్తించి,ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిపరిష్కారానికి కృషి చేయాలన్నదే దీనబంధు దర్బార్ ప్రధాన ఉద్దేశమని కవ్వంపల్లి పేర్కొన్నారు.